జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | శుక్రవారం 5 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 123 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



# ఉమ్మడి జిల్లాలో భారీ వర్షం

## జలమయమైన రోడ్లు

## కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

## కాపాడుకునేందుకు అన్నదాతల అవస్థలు

ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. కామారెడ్డి జిల్లా కేంద్రంలో గంటపాటు ఈదురుగాలులతో కూడిన వర్షం కురవగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పలు కాలనీల్లో రోడ్లు జలమయమవగా రైల్వేస్టేషన్ వెనుక భాగంలో ఓ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కిందపడిపోయింది. నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగ్‌రావ్‌పల్లి చౌరస్తా ప్రధాన రహదారిపై భారీ వృక్షం అడ్డంగా పడిపోయింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంతోపాటు చందూర్‌లోనూ గంటపాటు వర్షం కురిసింది.

**అంతంపల్లిలో తడిసిన ధాన్యం**

భిక్కనూరు మండలం అంతంపల్లి గ్రామంలో రైతులు ఆరబోసిన వడ్లు వరదలో కొట్టుకుపోయాయి. లారీల్లో లోడింగ్ చేసిన ధాన్యం బస్తాలు సైతం తడిసిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండలంలోని సౌత్ క్యాంపస్ సమీపంలో విద్యుత్ స్తంభాలు రోడ్డుకు అడ్డంగా విరిగిపడ్డాయి. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామంలో కొనుగోలు ప్రక్రియలో జాప్యం కారణంగా ధాన్యం కుప్పలు కేంద్రాల్లో అలాగే ఉన్నాయి.



# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యము



మండల ముల్లంగి 'ఐ'గ్రామం గ్రామసభలో పాల్గొని అనంతరం నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగేష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంపై బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చేస్తున్న విమర్శలను ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములు, కుంటలు, చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు కఠిన చర్యలు తీసుకుంటోందని, అక్రమ ఆక్రమణలను తొలగించేందుకు హైడ్రా తో బుల్డోజర్ చర్యలు చేపడుతోందన్నారు.రైతుల సంక్షేమం విషయంలో కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఎంతో గొప్పదని గుర్తు చేస్తూ, 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ అందించి వ్యవసాయ రంగానికి ఊతమిచ్చారని., బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ మీటర్ల వ్యవహారంలో రైతులను అయోమయానికి గురి చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల బోర్ల వద్ద మీటర్లు అమర్చే పేరుతో ఉచిత విద్యుత్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయదని, రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందజేస్తుందని., ఒకవేళ మీటర్లు పెడితే ఎన్నికలలో పోటీ చేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని గుర్తు చేశారు.

# రక్తదాతలు కాదు ప్రాణదాతలు



ఎచ్+రూా ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి

ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపు

రక్తదాతలను అభినందించిన అతిథులు

# అన్నారం, అర్గొండ గ్రామాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలు

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజలతో ముఖాముఖి పాల్గొన్న జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్ నాయక్



**కామారెడ్డి రూరల్, జూన్ 4 (ప్రజాజ్యోతి):** రాజంపేట మండల పరిధిలోని అన్నారం, అర్గొండ గ్రామాల్లో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై ఈ సమావేశాల్లో విస్తృతంగా చర్చించారు. అర్గొండ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) చందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులతో నేరుగా మాట్లాడారు. గ్రామంలో ఉన్న తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, విద్య, ఆరోగ్య సేవలు తదితర సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా చందర్ నాయక్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, సమస్యలను గ్రామ సభల ద్వారా తెలుసుకొని వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కార మార్గాలు రూపొందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు.

అలాగే గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గ్రామస్థుల అభిప్రాయాలను సేకరించి, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గ్రామ సభల్లో ప్రజలు తమ సమస్యలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులు వాటిని నమోదు చేసి పరిష్కార చర్యలు చేపట్టేందుకు ముందుకు వచ్చారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ సభలు ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు వేదికగా నిలిచాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# షబ్దిపూర్ తండా గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా భరద్వాజ్ బాధ్యతల స్వీకారం

**కామారెడ్డి రూరల్, జూన్ 4 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండల పరిధిలోని షబ్దిపూర్ తండా గ్రామ పంచాయతీకి నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శిగా భరద్వాజ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గాంధారి మండలంలోని సీతయి పల్లి గ్రామ పంచాయతీ నుంచి బదిలీపై వచ్చిన ఆయన నేడు అధికారికంగా పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నూతన కార్యదర్శికి పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. భరద్వాజ్ గతంలో సీతయి పల్లి గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తూ పరిపాలన, పారిశుధ్యం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో సమర్థవంతంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని పలువురు పేర్కొన్నారు. అదే సేవా దృక్పథంతో షబ్దిపూర్ తండా గ్రామ అభివృద్ధికి కూడా కృషి చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భరద్వాజ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. పారిశుధ్యం, తాగునీటి సౌకర్యం, వీధి దీపాల నిర్వహణ, హరితహారం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. గ్రామ పంచాయతీ ప్రజలకు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకుంటానని, ప్రజల సమస్యలను వినేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా నూతన కార్యదర్శికి తమ పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం కావడంతో పాటు ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. షబ్దిపూర్ తండా గ్రామ పంచాయతీకి నూతన కార్యదర్శిగా భరద్వాజ్ బాధ్యతలు చేపట్టడంతో గ్రామ పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని, గ్రామ అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 04. (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 532 గ్రామపంచాయతీలలో విడతల వారీగా ప్రత్యేక గ్రామసభలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు జూన్ 4, 6, 8, 10 తేదీలలో గ్రామసభలు నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులను పర్యవేక్షణ అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఇందులో భాగంగా గురువారం జిల్లాలోని 136 గ్రామపంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దోమకొండ మండలంలోని గొట్టుముక్కుల గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ హాజరై గ్రామస్థులతో సమావేశమయ్యారు.

గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, ఇతర జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మురికి కాలువలను శుభ్రపరచడం, పిచ్చి మొక్కలను తొలగించడం, తాగునీటి వనరులు, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచడం, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్--2026ను గ్రామపంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. తడి, పొడి, శానిటరీ , ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి నిర్వహించాలని సూచించారు.







గ్రీన్ బుట్టలో తడి వ్యర్థాలు, బ్లూ బుట్టలో పొడి వ్యర్థాలు, రెడ్ బుట్టలో శానిటరీ వ్యర్థాలు, నల్ల రంగు బుట్టలో ప్రత్యేక వ్యర్థాలను వేరు చేసి గ్రామపంచాయతీకి అందించాలని ప్రజలకు సూచించారు. గ్రామసభలో తాగునీటి నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ ఐ ఆర్-2026), పంటల మార్పిడి, బడిబాట కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు పంటల మార్పిడిని అలవాటు చేసుకొని ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో ప్రత్యేక గ్రామసభలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ గ్రామ సభలో ఎఫ్డిఓ, డిపిఓ, హార్టికల్చర్, డిఎల్పిఓ, సర్పంచ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభ జయజయ హే తెలంగాణ గీతం తో ప్రారంభించారు.

# కాంగ్రెస్ నేత గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి టీపీసీసీ డీఏసీ షోకాజ్ నోటీసు

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 04. (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) క్రమశిక్షణా చర్యల కమిటీ (డీఏసీ) కామారెడ్డి జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి షోకాజ్ నోటీసు జారీ చేసింది. డీఏసీ చైర్మన్, ఎంపీ డాక్టర్ మల్లు రవి మరియు డీఏసీ ఉపాధ్యక్షుడు శ్యామ్ మోహన్ అనంతుల సంయుక్తంగా జారీ చేసిన నోటీసులో, కామారెడ్డి జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలకు సంబంధించిన పత్రికా కథనాలు, అలాగే ఇతర పేలుడు పదార్థాలతో సంబంధించిన కేసు, మరియు మున్సిపాలిటీలోని పాత సామాను అమ్మిన కేసు మరియు భూ కబ్జాలపై కేసు అలాగే అతనిపై దాదాపు 13 ఎఫ్ఐఆర్లు 420 కేసులు ఆధారలతో సహా వచ్చిన ఆరోపణలపై కమిటీ దృష్టికి వచ్చిన అంశాలను ప్రస్తావించారు. అదేవిధంగా, పార్టీకి చెందిన ఒక సీనియర్ నాయకుడిపై చేసిన వ్యాఖ్యలు పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించాయనే ఆరోపణలు కూడా నోటీసులో పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో, తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి పూర్తి స్థాయి లిఖితపూర్వక వివరణను ఏడు రోజులలోగా, అంటే 11 జూన్ 2026 లోపు డీఏసీకి సమర్పించాలని చంద్రశేఖర్ రెడ్డిని నోటీసు ద్వారా ఆదేశించారు.

ఫిర్యాదులు మరియు ప్రాతినిధ్యాల ప్రతులను కూడా నోటీసుకు జతచేసినట్లు టీపీసీసీ డీఏసీ వెల్లడించింది. వివరణ అందిన అనంతరం పార్టీ నియమ నిబంధనల ప్రకారం తదుపరి చర్యలపై కమిటీ నిర్ణయం తీసుకునే అవకాశం



TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Hyderabad-500001. Tel: 040-24603718 Fax: 24602383

Shyam Mohan Anantula MBA, LL.B
Chairman, Intellectual Cell
Vice – Chairman, Disciplinary Action Committee

Dr Mallu Ravi
MP and Chairman , DAC

4th June, 2026

To
Shri Gaddan Chandra Shekhar Reddy,
PCC General Secretary,
Kamareddy District.

SHOW-CAUSE NOTICE

The DAC, TPCC has received complaints against you, from public representatives of Kamareddy district, several press reports against your antiparty statements in public meetings, also alleging your involvement in a number of criminal cases etc. it is also noted that you made undesirable public comment about a senior leader damaging his reputation and also Congress party's image.

As such, you are hereby called to give detailed written explanation before DAC within seven days - before 11th June, 2026.

Shyam Mohan A.
Vice-Chairman, DAC, TPCC

Dr.Mallu Ravi
MP & Chairman, DAC, TPCC

PS: Some of the copies of complaints/representations received are enclosed for your understanding and written reply.

Res.: 'Mathura', 9, Banjara Avenue, Banjara Hills, Hyderabad - 500034, India.
Mob.: 09885474999, E-mail: ashyammohan9@gmail.com

# నూతన మున్సిపల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**బాన్సువాడ, జూన్ 4 (ప్రజా జ్యోతి):** బాన్సువాడ మున్సిపల్ నూతన కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గంగాధర్‌ను పట్టణ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కమిషనర్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుడు యండి. దావూద్ మరియు మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ మహమ్మద్ మాజీద్ (ముజ్జు) నూతన కమిషనర్ గంగాధర్‌ను కలుసుకుని పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా వారు గంగాధర్‌కు అభినందనలు తెలియజేస్తూ, బాన్సువాడ పట్టణ అభివృద్ధికి కృషి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ మున్సిపల్ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. నూతన బాధ్యతలు స్వీకరించిన గంగాధర్‌కు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పట్టణాభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఉచిత రక్త పరీక్షల కార్యక్రమం ప్రారంభం





**కామారెడ్డి ప్రతినిధి జూన్ 04. (ప్రజాజ్యోతి)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బిక్నూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా సంఘాల సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత రక్త పరీక్షల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి రక్త పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించి, మహిళలకు నిర్వహిస్తున్న రక్త పరీక్షల తీరును పరిశీలించారు. ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించేందుకు ఇటువంటి పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రక్తహీనత వంటి సమస్యలను గుర్తించి తగిన చికిత్స పొందాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవీందర్, సర్పంచ్ చైర్మెన్, తహసీల్దార్, డిఆర్డిఓ దామోదర్ రెడ్డి, ఏడిఎల్ డిఆర్డిఓ విజయలక్ష్మి, మండల అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో చేరాలని అధ్యాపకుల ప్రచారం



**నాగిరెడ్డిపేట్,జూన్4(ప్రజాజ్యోతి);** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026 -- 27 విద్యా ప్రవేశాల కోసం విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దాంట్లో భాగంగా గురువారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కళాశాల అధ్యాపకులు బంజారా, జానకంపల్లి బొల్లారం గ్రామాల్లోని పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను నేరుగా కలిసి కళాశాల ప్రత్యేకతలు, అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు విద్యా అవకాశాలు, సౌకర్యాలు మరియు ప్రవేశాల గురించి అవగాహన కల్పించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం కల్పిస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజశేఖర్, సంగీత, రాధ గౌతమీ,షహీన్,సందీప్ మరియు అశోక్ పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 04. (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో కామారెడ్డి జిల్లా పోలీసులు "అరైవ్ అలైవ్ – – క్షేమంగా ఇంటికి చేరండి" కార్యక్రమం ద్వారా ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించి ప్రాణాలను కాపాడవచ్చని సూచిస్తున్నారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ వినియోగించాలని తెలిపారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడపరాదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని, అతివేగం మరియు నిర్లక్ష్య డ్రైవింగ్ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని ప్రజలకు వివరించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, "గమ్యానికి చేరుకోవడం కంటే క్షేమంగా చేరుకోవడమే ముఖ్యం. మీ కోసం ఇంట్లో కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ బాధ్యతాయుతంగా ప్రయాణించాలి" అని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, సురక్షిత సమాజ



నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుల నమోదు 10 శాతం పెంచేందుకు కృషి చేయాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 04. (ప్రజాజ్యోతి)** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీఎస్), మోడల్ స్కూళ్లు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల నమోదును గత ఏడాదితో పోలిస్తే కనీసం 10 శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుంచి కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, మండల విద్యాధికారులు (ఎంఈఓఎస్), కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రవేశాల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో విద్యార్థుల నమోదు కోసం ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. పాఠశాల వయస్సు పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించేందుకు ప్రత్యేక బృందాలతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. డ్రాప్‌అవుట్ విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రవేశాల ప్రక్రియపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, రోజువారీ పురోగతిని సమీక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్



ఎన్ వి గిరి, సంబంధిత విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, మండల విద్యాధికారులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# 2026-27 జిల్లా రుణ ప్రణాళిక ఆవిష్కరణ

**వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, స్వయం సహాయక సంఘాలకు రుణాల పంపిణీని మరింత విస్తరించాలి**

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 04. (ప్రజాజ్యోతి)** ఐడీఓసీ నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మార్చి-2026 త్రైమాసికం (క్యూ 4) ముగింపు సందర్భంగా జిల్లా సంప్రదింపుల కమిటీ (డిసిసి), జిల్లా స్థాయి సమీక్షా కమిటీ (డిఎల్ఆర్సి) సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించబడింది. ఈ సమావేశంలో నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి (డిడిఎం) ప్రవీణ్ కుమార్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ బ్యాంక్ అధికారి శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జె. చంద్రశేఖర్, వివిధ బ్యాంకుల నియంత్రణాధికారులు, జిల్లా స్థాయి శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో బ్యాంకుల పనితీరును సమీక్షించిన జిల్లా కలెక్టర్, కొత్త పంట రుణాల మంజూరు, పంట రుణాల పునరుద్ధరణ, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు (ఎం ఎస్ ఎం ఈ) రుణాల మంజూరు, స్వయం సహాయక సంఘాల (ఎస్హెచ్జిఎస్)



బ్యాంకు అనుసంధానం, వివిధ ప్రభుత్వ పథకాల కింద రుణాల పంపిణీ అంశాలపై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ రంగానికి సకాలంలో రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎంఎస్ఎంఈల అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని, మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు బ్యాంకులు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన లబ్ధిదారుల రుణ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి లక్ష్యాలను పూర్తి చేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సందర్భంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కామారెడ్డి జిల్లా రుణ ప్రణాళిక (డిస్టిక్ క్రెడిట్ ప్లాన్ – డిసిపి)ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. మొత్తం రూ. 9,132.56 కోట్ల రుణ లక్ష్యంతో రూపొందించిన ఈ ప్రణాళికలో వ్యవసాయ రంగానికి రూ. 6,226.59 కోట్లు, పంట రుణాలకు రూ. 3,806.71 కోట్లు, వ్యవసాయ టర్మ్ లోన్లకు రూ. 1,798.84 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ. 1,282.00 కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించారు. జిల్లా అభివృద్ధి లక్ష్యాల సాధనలో బ్యాంకులు, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఆర్థిక సమ్మిళితాభివృద్ధి (ఫైనాన్షియల్ ఇంక్లూజన్) సాధనకు ప్రతి అర్హ కుటుంబానికి బ్యాంకింగ్ సేవలు చేరేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

సమావేశంలో పాల్గొన్న బ్యాంకర్లు, అధికారులు 2026-27 సంవత్సరానికి నిర్దేశించిన రుణ లక్ష్యాల సాధనకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# ఇస్రోజీవాడిలో ఉపాధి హామీ పనుల ఆకస్మిక తనిఖీ

**పనుల నాణ్యత, హాజరు వివరాలపై గ్రామ పంచాయతీ కార్యదర్శి సమీక్ష**

**కామారెడ్డి రూరల్, జూన్ 4 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో చేపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) పనులను గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ రావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పరిధిలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల ప్రగతిని పరిశీలించి, కూలీల హాజరు, పనుల నాణ్యత, పనుల నిర్వహణ విధానంపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడి పనుల అమలు, వేతనాల చెల్లింపులు, పనుల సమయంలో ఎదురవుతున్న సమస్యల గురించి ఆరా తీశారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని, కూలీలు కేటాయించిన పనులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా జరగాలని, హాజరు



నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. గ్రామాభివృద్ధికి ఉపాధి హామీ పనులు కీలకమని, వాటి ద్వారా గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు స్థానిక ప్రజలకు ఉపాధి లభిస్తోందని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కొప్పుల రాకేష్, ఉపాధి హామీ కూలీలు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# తప్పిపోయిన ఇద్దరు చిన్నారులను గుర్తించి తల్లికి క్షేమంగా అప్పగించిన బిచ్కుంద పోలీసులు




**కామారెడ్డి ప్రతినిధి జూన్ 04. (ప్రజాజ్యోతి)** శుక్రవారం ఉదయం బిచ్కుంద బస్టాండ్ ప్రాంతంలో ఇద్దరు చిన్నారులు ఒంటరిగా సంచరిస్తుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే బిచ్కుంద పోలీసులు అక్కడికి చేరుకుని చిన్నారులను తమ సంరక్షణలోకి తీసుకుని వారి కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకునేందుకు చర్యలు చేపట్టారు. పోలీసుల చొరవ, ప్రజల సహకారంతో చిన్నారుల కుటుంబ సభ్యులను గుర్తించడం జరిగింది. అనంతరం చిన్నారుల తల్లి, కడమంచి అనిత (భర్త: రాములు), నివాసం: ఎల్లమ్మ కొచ్చా, బిచ్కుంద ని గుర్తించి, అవసరమైన ధృవీకరణ అనంతరం చిన్నారులను క్షేమంగా ఆమెకు అప్పగించారు.

ఈ సందర్భంగా చిన్నారులను గుర్తించి పోలీసులకు సమాచారం అందించిన ప్రజలకు, కుటుంబ సభ్యులను గుర్తించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ బిచ్కుంద పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారులు సురక్షితంగా తమ కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోవడంతో తల్లి కడమంచి అనిత పోలీసులకు, సహకరించిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి చిన్నారులు, వృద్ధులు లేదా మానసిక స్థితి సరిగా లేని వ్యక్తులు తప్పిపోయినట్లు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం

ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల సాద్విక





**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 4** బీబీపేట మండల కేంద్రంలో గురువారం రోజున 10వ వార్డు గుర్రాల బస్తి లో అండర్ డ్రైనేజ్ పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన గ్రామ సర్పంచ్ సాద్విక సాయి. ఈ సందర్భంగా సర్పంచ్ సాద్విక మాట్లాడుతూ రాబోయే వర్షా కాలం లో దోమలు, ఈగలు రాకుండా ఎలాంటి అనారోగ్య సమస్యల భారిన పడకుండా ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేస్తామని సర్పంచ్ తెలియ చేశారు. ఇలాంటి కార్యక్రమాలకు గ్రామ ప్రజలు పెద్దలు సహకరించాలని వారు కోరారు. అనంతరం గ్రామ ప్రజలు గల్లీ వాసులు అండర్ డ్రైనేజ్ పనులు చేస్తున్నందుకు సంతృప్తి చెంది హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది వార్డు అభివృద్ధి చేస్తున్నందుకు వార్డ్ మెంబర్ మొహమ్మద్ ఆసిఫ్ ను అలాగే సర్పంచ్,ఉప సర్పంచ్ లకు గల్లి సభ్యులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ సాద్విక సాయినాథ్,సెక్రటరీ రమేష్ కుమార్,ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, వార్డ్ మెంబర్లు మొహమ్మద్ ఆసిఫ్, శ్యాగ శ్రీకాంత్, రవి,బట్టుపల్లి రేవతి రాము గౌడ్, రమేష్,కారోబర్ సిద్ధరాములు గల్లీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**నాగిరెడ్డిపేట్,జూన్4(ప్రజాజ్యోతి):** పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని పల్లె బొగుడ తండా గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం పల్లెబొగుడ తండా గ్రామానికి చెందిన ధనావత్ రెడ్యా(45) వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించేవాడని అటవీ భూమి సాగు విషయంపై కేసు నమోదు కావడంతో కొంత కాలంగా కోర్టుల చుట్టూ తిరుగుతూ మానసికంగా ఆందోళన చెందుతూ బాధపడుతూ ఉండేవాడని,బుధవారం ఎల్లారెడ్డి పట్టణానికి కూరగాయలు అమ్మడానికి వెళుతున్నానని ఇంటి నుంచి వెళ్లాడని సాయంతం గ్రామా శివారులోని కబురం కుంటలో గుర్తుతెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిఉండగా గ్రామస్తులు గుర్తించి సమాచారం అందించడంతో వెంటనే చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ



గురువారం మధ్యాహ్నం మృతి చెందినట్లు భార్య ధనావత్ అన్సి ఫిర్యాదులో పేర్కొన్నారు.భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఇస్రోజీవాడి గ్రామ పంచాయతీకి నూతన కార్యదర్శిగా రవీందర్ రావు

## ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడి

## గ్రామాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపడతానన్న నూతన పంచాయతీ కార్యదర్శి

**కామారెడ్డి రూరల్, జూన్ 4 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామ పంచాయతీకి బదిలీపై నూతనంగా వచ్చిన గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ రావు సోమవారం అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తుల సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. రవీందర్ రావు గత నాలుగున్నర సంవత్సరాలుగా మద్నూర్ మండలం రాయచూర్ గ్రామ పంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహించారు. అక్కడ గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాల మెరుగుదల, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో చురుకైన పాత్ర పోషించి ప్రజల ప్రశంసలు పొందారు. తన సేవా కాలంలో గ్రామ పంచాయతీ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. బదిలీపై ఇస్రోజీవాడి గ్రామానికి వచ్చిన రవీందర్ రావు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్యం, హరితహారం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, మురుగు కాలువల అభివృద్ధి, పంచాయతీ సేవల పారదర్శక అమలుకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పంచాయతీ కార్యాలయాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే విధంగా పనిచేస్తానని చెప్పారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అభివృద్ధి అవసరాలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రవీందర్ రావు అనుభవజ్ఞుడైన అధికారిగా మంచి పేరు సంపాదించుకున్నారని, ఆయన సేవలు ఇస్రోజీవాడి గ్రామాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనుల వేగవంతానికి ఆయన కృషి చేయాలని కోరారు.



గ్రామ పంచాయతీ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలు అందించేందుకు నూతన కార్యదర్శి చర్యలు తీసుకుంటారని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి, ప్రభుత్వ పథకాల అమలులో మరింత సమర్థవంతంగా పనిచేయాలని కోరారు.

నూతన బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రావుకు గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రజలందరి సహకారంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

# పలు అభివృద్ధి పనులపై గ్రామసభ నిర్వహణ

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించిన సర్పంచ్



**సదాశివనగర్, జూన్ 04 (ప్రజాజ్యోతి):** సదాశివనగర్ మండలలోని అమర్ల బండ గ్రామంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై ఈ సమావేశాల్లో విస్తృతంగా చర్చించారు. గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి మండల ప్రజా పరిషత్ అధికారి సంతోష్ కుమార్. ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులతో నేరుగా మాట్లాడారు. గ్రామంలో ఉన్న తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, విద్య, ఆరోగ్య సేవలు తదితర సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామం అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, సమస్యలను గ్రామ సభద్వారా తెలుసుకొని వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కార మార్గాలు రూపొందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. అలాగే గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గ్రామస్థుల అభిప్రాయాలను సేకరించి, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులు వాటిని నమోదు చేసి పరిష్కార చర్యలు చేపట్టేందుకు ముందుకు వచ్చారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలరాజ్. ఉప సర్పంచ్ గంగాధర్. గ్రామ కార్యదర్శి రవీందర్. పాలకవర్గ సభ్యులు మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రజాపతి. జిపిఓ,అంగన్వాడి సిబ్బంది, ఆశాలు వివిధ శాఖల అధికారులు గ్రామ మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ సభలు ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు వేదికగా నిలిచాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# భూంపల్లిలో గ్రామదేవతలకు ఘనంగా బోనాలు

## భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన గ్రామస్తులు

## పండుగ వాతావరణంలో కళకళలాడిన గ్రామం



**సదాశివనగర్, జూన్ 04 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో గ్రామదేవతలైన నల్లపోచమ్మ, పోలేరమ్మ, నాయకమ్మ, ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ, ఐదు చేతుల పోచమ్మ, పిల్లి పోచమ్మ అమ్మవార్లకు బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు సంప్రదాయబద్ధంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించగా గ్రామమంతా ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సంప్రదాయ దుస్తులు ధరించి డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా గ్రామ దేవాలయాలకు చేరుకున్నారు. గ్రామ వీధులన్నీ భక్తి గీతాలు, జైజై ధ్వనులతో మారుమోగాయి. అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, గాజులు, కొబ్బరికాయలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో శాంతి, సుభిక్షం నెలకొనాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశు సంపద అభివృద్ధి ఉండాలని భక్తులు మొక్కులు చెల్లించారు. బోనాల ఉత్సవాల్లో పోతరాజుల విన్యాసాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. డప్పు వాయిద్యాల మోత, పోతరాజుల నృత్యాలు, శివసత్తుల ఆటలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ కళారూపాలు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. ప్రతి ఏడాది నిర్వహించే బోనాల పండుగ గ్రామ ప్రజల ఐక్యతకు, భక్తి భావనకు ప్రతీకగా నిలుస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గ్రామదేవతల ఆశీస్సులతోనే గ్రామంలో శాంతి, సుభిక్షాలు నెలకొంటాయని విశ్వసిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకలు గ్రామ ప్రజల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాల్లో ప్రత్యేక హారతులు, భజనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. కుటుంబ సమేతంగా పాల్గొన్న భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్, ఉపసర్పంచ్ దానే రాజయ్య, సదాశివనగర్ మాజీ ఎంపీపీ గైని అనసూయ రమేష్, వార్డ్ సభ్యులు కుమ్మరి కాశయ్య, మొగ్గం రజిత--సుమన్, ముకుందగారి సుధాకర్ రావు, అంజనీబాయి--గోపాలరావు, గడిల లత--దత్తురావు, మొగ్గం రాజమణి--రమేష్, బండ శీను, మొగ్గం బాలరాజ్, మొగ్గం సాయిలు, గ్రామ పెద్దలు, మహిళామణులు, యువకులు, భక్తులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ వర్షానికి తడిసి ముద్దయిన వరి ధాన్యం

కాంటలు కాక నిలిచిపోయిన వరి ధాన్యం

కురిసిన వర్షానికి తడిసి నైవేద్యంల మారిన వరి ధాన్యం

కంటతడి పెడుతున్న రైతన్నలు





**సదాశివనగర్, జూన్ 04 (ప్రజాజ్యోతి)**దరైతులు కష్టపడి పండించిన పంటలు వరి కొనుగోలు కేంద్రాల వద్ద కాంటలు అవ్వకపోగా నైవేద్యంల మారాయి. సదాశివనగర్ మండలంలోని గురువారం కురిసిన వర్షానికి రైతులు పండించిన వరి ధాన్యం కంటలు అవ్వకపోగా రైతుల పాలిట శాపంగా మారింది వర్షాకాలంలో పంటలు పెట్టే సమయం వచ్చిన నేటికీ కొనుగోలు కేంద్రాల వద్ద ఎండు కుప్పలు కురిసిన వర్షానికి తడిసి ముద్దయ్యాయి ఇకనైనా ప్రాధికారులు స్పందించి తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతుల కష్టాలు విడదీయాలని మండలంలోని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి తరలించి పెట్టుబడి సాయంకి అందే విధంగా డబ్బులు వెంటనే అందించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అడవుల వాళ్ళ కలిగే లాభాల మీద అవగాహన కల్పించిన ఎఫ్ఎస్ఓ అతీఫ్ అహ్మద్ ఎఫ్బి ఓ



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 4** ఇందల్వాయి మండల కేంద్రంలోని జీకే తండా లో ఉపాధి హామీ పని చేస్తున్న వారి దగ్గరికి వెళ్లి అడవుల సంరక్షణకై అడవి వల్ల మన కలిగే లాభాలు ఏంటి అని వివరించి చెప్పిన ఎఫ్ ఎస్ ఓ వారి వెంట గ్రామ సర్పంచ్ సర్పంచ్ లావుడియా శిరీష మహిపాల్ నాయక్ ఉప సర్పంచ్ దేగవత్ రజిత సుధర్ నాయక్ వార్డ్ మెంబర్లు, ఖీూ అతిఫ్ అహ్మద్ ఖీదీూ నవీన్ రాజ్ సార్, ఫారెస్ట్ అధికారులు అడవి సంపద పరిరక్షణ, జీవసంచారం నుండి రక్షణ,అడవుల వల్ల కలిగే లాభాలు వంటి విషయాలపై తండ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

## తెలంగాణ అవతార దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను అవమాన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.






వినతి పత్రము

తేది:04/06/2026

శ్రీయుత గౌరవనీయులైన సబ్ ఇన్స్పెక్టర్ కోటగిరి గారికి నమస్కరించి వ్రాయునది...

**విషయము : "జూన్ 2 వ తేదీన 12 వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వర్ని వ్యవసాయ మార్కెట్ కమిటి సభ్యులు జాతీయ జెండను అవమన పర్చుట గురించి"**

నేను అనగా ఏముల నవీన్ s/o పెద్ద నర్సయ్య, వయస్సు: 38 కులం : Bc-D(M.kapu), r/o : కోటగిరి వృత్తి : వ్యవసాయం. వర్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు అందరు కలిసి ఇండియన్ ఫ్లాగ్ రూపంలో కేకును తయారు చేపించి **మన దేశా జాతీయ జెండ ను అవమాన పరుస్తూ కేక్ కటింగ్ చేయడం జరిగింది**, దేశ అవునత్యాన్ని దెబ్బతీసే విధంగా,చేసిందే కాకుండా, జాతీయ జెండాని పార్టీ జండగ, వక్రీకరిస్తూ, సోషల్ మీడియాలో, వాళ్ళ స్టేటస్ లల్లో పోస్టులు పెట్టుకొని దేశాన్ని హేళన చేయడం దేశ పౌరులందరికీ బాధను కలిగించింది, దేశద్రోహానికి పాల్పడినటువంటి వీరందరి పైన, దేశద్రోహం కేసులు నమోదు చేసి, భవిష్యత్తులో ఇలాంటి తప్పులు ఎవ్వరు చేయకుండా చట్టపరమైన చర్యలు తీసుకోగలరని, మా యొక్క మనవి.

ధన్యావాదలు...

ఇట్లు
ఏముల నవీన్
s/o పెద్ద నర్సయ్య
సెల్:7386247777

**కోటగిరి ,జూన్ 4 ,ప్రజా జ్యోతి.** బాన్స్వాడ నియోజకవర్గంలోని వారిని మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను అవమానపరిచినందుకు బిజెపి నాయకులు రుద్రూర్ పోలీస్ స్టేషన్లో, కోటగిరి పోలీస్ స్టేషన్ లో వినయ్ పత్రం సమర్పించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి కోరారు. వర్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి ఇండియన్ ఫ్లాగ్ రూపంలో కేకును తయారుచేసి మ దేశ జాతీయ జెండాను అవమానపరుస్తూ కేక ను కట్ చేయడం జరిగింది అని దేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా చేసిన కూడా జాతీయ జెండాని పార్టీ జెండాగా వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో వాళ్లు వాట్సాప్ లో పోస్టులు పెట్టుకొని దేశాన్ని పేర్లను చేయడం దేశం పౌరులందరికీ బాధను కలిగించింది దేశద్రోహానికి పాల్పడ్డ వీరిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని భవిష్యత్తులో ఇలాంటి తప్పులు ఎవరు చేయకుండా చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.

# గ్రామదేవతలకు బోనాలు





**రామారెడ్డి జూన్ 4 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఐదు బేడల సంఘ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం పోచమ్మ బోనాలు, అదేవిధంగా గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు కూడా బోనాలు తీయడం జరిగింది. భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించడం జరిగింది. గ్రామంలో పండుగ ఘనంగా ఉత్సాహంగా ఉల్లాసంగా భక్తి శ్రద్ధలతో బంధువుల సమక్షంలో వాతావరణం నెలకొంది. గ్రామంలో గ్రామదేవతలైన ఊళ్లే పోచమ్మ, నల్లపోచమ్మ, పోలేరమ్మ. నాయకమ్మ, ముత్యాలమ్మ, అమ్మవార్లకు బోనాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు సంప్రదాయబద్ధంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. బోనాల పండుగ గ్రామ ప్రజల ఐక్యతకు, భక్తి భావనకు ప్రతీకగా నిలుస్తుందని మున్నూరు కాపు సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండగలు ఘనంగా జరిపించారు. ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు నెరవేరిన భక్తులు ప్రత్యేక బోనాలు సమర్పించి తమ కృతజ్ఞతను తెలియజేశారు.

ఈ సందర్భంగా మహిళలు కొత్త కుండలను పసుపు, కుంకుమ, వేపాకులతో అందంగా అలంకరించి, వాటిలో అన్నం, పాలు, బెల్లంతో నైవేద్యం సిద్ధం చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి, తలపై బోనాలు మోసుకుంటూ డప్పు వాయిద్యాల నడుమ డీజే సప్పుడు తో ఊరేగింపుగా గ్రామ దేవాలయాలకు చేరుకున్నారు. గ్రామ వీధులన్నీ భక్తి గీతాలు, జైజై ధ్వనులతో మారుమోగాయి. అమ్మవారికి బోనాలతో పాటు పట్టు వస్త్రాలు, గాజులు, కొబ్బరికాయలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో శాంతి, సుభిక్షం నెలకొనాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద వృద్ధి చెందాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. పిల్లాపాపలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక మొక్కులు చెల్లించారు.

బోనాల ఉత్సవాల్లో పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పు వాయిద్యాల మోత, పోతరాజుల నృత్యాలు, శివసత్తుల ఆటలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ కళారూపాలు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను విజయవంతం చేశారు. గ్రామ దేవతల ఆశీస్సులతోనే గ్రామాల్లో శాంతి, సుభిక్షాలు నెలకొంటాయని విశ్వసిస్తున్నామని తెలిపారు. బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని, ఈ వేడుకలు గ్రామ ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు,ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతల అనుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, వ్యవసాయంలో సమృద్ధి కలగాలని, గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని భక్తులు ప్రార్థించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్,ఉపసర్పంచ్ నవీన్, వార్డ్ మెంబర్ లు మరియు గ్రామ పెద్దలు మహిళామణులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాసం పల్లి తండాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

అభివృద్ధి పనులపై విస్తృత చర్చ

గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కీలకం

ఎంపీడీవో హెప్సీబా రాణి





**కామారెడ్డి రూరల్, జూన్ 04 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలంలోని క్యాసం పల్లి తండా గ్రామంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై గ్రామస్థులు, అధికారులు కలిసి విస్తృతంగా చర్చించారు.

ఈ గ్రామసభకు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) హెప్సీబా రాణి ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజలతో ముఖాముఖి సమావేశమయ్యారు. గ్రామంలో తాగునీటి సరఫరా, అంతర్గత రహదారులు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యాలు, విద్యా మరియు వైద్య సేవలకు సంబంధించిన సమస్యలను గ్రామస్థులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. గ్రామసభల ద్వారా ప్రజల అవసరాలు, సమస్యలు తెలుసుకుని వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కార మార్గాలను రూపొందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గ్రామస్థుల అభిప్రాయాలను సేకరించి, ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు వెల్లడించారు.

గ్రామసభలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులు వాటిని నమోదు చేసి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు ముందుకు వచ్చారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అధికారులు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు గ్రామసభలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, ఉపసర్పంచ్, గ్రామ కార్యదర్శి నాగరాణి, పాలకవర్గ సభ్యులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, జీపీవో, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామ ప్రజల సమస్యలను నేరుగా విని, అభివృద్ధి పనులపై చర్చించడం ద్వారా ఈ గ్రామసభ ప్రజల్లో విశేష స్పందనను రేకెత్తించింది. గ్రామాభివృద్ధికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని సభలో పలువురు అభిప్రాయపడ్డారు.

# నర్సన్నపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం
అభివృద్ధి పనులపై విస్తృత చర్చ
గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కీలకం
: ఎంపీఓ త్రివేద్





**కామారెడ్డి రూరల్, జూన్ 04 (ప్రజాజ్యోతి):**కామారెడ్డి మండలంలోని నర్సన్నపల్లి గ్రామంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, మౌలిక వసతుల కల్పన, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన తదితర అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కలిసి సుదీర్ఘంగా చర్చించారు. గ్రామసభకు మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) త్రివేద్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య, రహదారుల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, విద్యుత్ సరఫరా, విద్యా మరియు వైద్య సేవల మెరుగుదల వంటి పలు అంశాలను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు సూచించిన సమస్యలను నమోదు చేసుకున్న అధికారులు వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీఓ త్రివేద్ మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి గ్రామసభలు కీలక వేదికలని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కార మార్గాలు రూపొందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెరిగినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజల అభిప్రాయాలను సేకరించి ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గ్రామసభలో ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా అధికారుల దృష్టికి తీసుకురాగా, వివిధ శాఖల అధికారులు వాటిని నమోదు చేసి పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అధికారులు వివరించారు. గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాలు లభిస్తున్నాయని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాసమొల్ల రవి, ఉపసర్పంచ్, గ్రామ కార్యదర్శి పద్మావతి, పాలకవర్గ సభ్యులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, జీపీవో, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజల సమస్యలను నేరుగా విని, అభివృద్ధి పనులపై చర్చిస్తూ ప్రజలతో ముఖాముఖి నిర్వహించిన ఈ గ్రామసభ విశేష స్పందన పొందింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమిష్టిగా కృషి చేస్తే గ్రామాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని సభలో పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామ సమస్యల పరిష్కారానికి, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు ఈ గ్రామసభ దోహదపడిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి..



**డిచ్ పల్లి ప్రజాజ్యోతి జూన్ 4** డిచ్ పల్లి మండలం నాగపూర్ గెట్ చౌరస్తా జాతీయ రహదారి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు... నాగపూర్ చౌరస్తా వద్ద 44వ జాతీయ రహదారిపై బైక్ కారును వెనుకనుంచి ఢీకొనడంతో బైక్ అదుపు తప్పి పడిపోగా వెనకనుండి వేగంగా వస్తున్న కంటెనెర్ బైక్ పై నుండి వెళ్లడంతో ఇద్దరు అక్కడిక్కడే మృతచెందరు. కామారెడ్డి నుండి ఆర్మూర్ వెళ్తుండగా చోటుచేసుకుంది.. మృతి చెందిన జక్రాన్ పల్లి మండలం లోని ఇంద్రనగర్ కు చెందిన నవీన్, నానీ గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..

# తె. యూ లో ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేయాలి

కాంగ్రెస్ నేతల నిర్లక్ష్యంపై ఏబీవీపీ మండిపాటు



**డిచ్ పల్లి ప్రజాజ్యోతి జూన్ 4** తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రధాన క్యాంపస్‌లో ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ లైబ్రరీ ముందు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ యూనివర్సిటీ కార్యదర్శి సమీర్ మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఫార్మసీ కళాశాల లేకపోవడంతో బైపీసీ పూర్తి చేసిన వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. బీ.ఫార్మసీ చదవాలంటే 250–350 కి.మీ దూరం వెళ్లి ప్రైవేట్ కళాశాలల్లో లక్షల ఫీజులు చెల్లించాల్సి వస్తోంది. ఇది గ్రామీణ, వెనుకబడిన విద్యార్థులకు పెను భారంగా మారింది” అని తెలిపారు. విద్యార్థుల సమస్యపై స్థానిక కాంగ్రెస్ నేతలను పలుమార్లు కలిసి వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి స్పందన లేదు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటం సరికాదు. ప్రభుత్వం వెంటనే స్పందించి, 2026–27 విద్యా సంవత్సరం నుండి తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ప్రారంభించేలా జీఓ జారీ చేయాలి” అని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ సంయుక్త కార్యదర్శి అనిల్, నాయకులు నితిన్, సతీష్,సంజీవ్ ,రాజు ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి కి ఘన సన్మానం.

ఫోటో రైటప్ : ఎస్సైని సన్మానించిన జాడి కాంగ్రెస్ పార్టీ నాయకులు.,



**ప్రజా జ్యోతి బోధన్. మే. 4..నిజామాబాద్** జిల్లా బోధన్ రూరల్ ఎస్సైగా ఉత్తమ సేవలు అందించి బదిలీపై వెళుతున్న ఎస్సై మచ్చెందర్ రెడ్డిని గురువారం సాలూర మండలం జాడి జమాల్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ బాబుతో కలసి శాలువాల వేసి ఘనంగా సత్కరించారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించిన ఎస్సైని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.పోలీస్ శాఖలో మంచి పదోన్నతులు పొంది ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సుందర్ రాజు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ ఆరోగ్యరాజు,కే.బాలరాజు,సోషల్ మీడియ జిల్లా కన్వినర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జాడి సుందర్ రాజ్ విఠల్,మజార్, ఎందుకు అయితే జాడి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కౌటిల్యలు ఉన్నారు.

# అనుమతులు లేని రేసోనన్స్ అకాడమీ ని నమ్మి విద్యార్థులు మోసపోవద్దు – విద్యార్థి సంఘాలు

**నిజామాబాదు ప్రజాజ్యోతి జూన్ 05:** నిజామాబాద్ జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకున్నప్పటికీని రిసోనాన్స్ ఐఐటి ఫౌండేషన్ నీట్ అకాడమీ ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు స్టడీ చెప్తామంటూ ఈ రోజున వంశీ ఇంటర్నేషనల్ హోటల్ నిజామాబాద్ లో సాయంత్రం నాలుగు గంటలకు మాజీ ఐపీఎస్ నారాయణ గారి చేతుల మీదుగా లాంచ్ చేయబోతున్నారు ఒక అనుమతులు లేనటువంటి సంస్థకి ఇంత గొప్ప వ్యక్తి ఈరోజు ప్రచారానికి రావడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. గొప్ప గొప్ప వ్యక్తులు దీని ప్రచారానికైనా వచ్చినప్పుడు ఆదర్శవంతంగా యువత విద్యార్థులు మేధావులు తీసుకుంటారు అలాంటప్పుడు మనం ఒక సంస్థకి సపోర్ట్ చేస్తున్నామని తెలిసినప్పుడు కనీసం దానికి అనుమతులు ఉన్నాయా దానివల్ల ఎవరైనా నష్టపోతున్నారా మంచి జరుగుతుందా కనీసం తెలుసుకోవలసిన బాధ్యత వస్తున్నటువంటి అతిధులకు ఉండాలి. అనుమతులు లేనటువంటి సంస్థలకి ఐకాన్ గా రావడం అనేది చాలా దారుణం ఎవరికైనా ఇబ్బంది కలిగిన ఎవరైనా మోసపోయిన అమ్మాయిలకు రక్షణ కరువైన భవిష్యత్తులో ఇంకేమైన కొత్త సమస్యలు వచ్చినా అనుమతులు లేకపోవడం వల్ల నష్టపోయిన



వ్యక్తులు ఎవరిని సంప్రదిస్తారు ఇది విద్యా సంస్థకు సంబంధించింది అదేవిధంగా విద్యార్థులు కష్టపడి చదివితే గాని వారి తల్లిదండ్రులు లక్షల డబ్బులు పోస్తే గాని ముందుకెళ్ళని చదవులు కాబట్టి అనుమతులు లేకుండా ఈరోజు నిజామాబాద్ లో వంశీ ఇంటర్నేషనల్ లో లాంచ్ అవుతున్నటువంటి రెసోనాన్స్ అకాడమీ అంటూ విద్యార్థుల ముందుకు వస్తున్న యాజమాన్యానికి అదే విధంగా ఆ భవనానికి జిల్లా విద్యాధికారి గారు స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని ఆ అనుమతి లేనటువంటి అకాడమీ నడవకుండా దాన్ని సీజ్ చేయాలని లేదంటే విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే విద్యార్థి సంఘాలుగా ఊరుకోమని అనుమతులు తీసుకోకుండా నడపడం వల్ల భవిష్యత్తులో విద్యార్థులు నష్టపోతారని ఇది గుర్తించి కోచింగ్ సెంటర్ల బాధ్యత జిల్లా విద్యాధికారిది కావున తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని జిల్లాలోని విద్యార్థి సంఘాలు ఖూఖా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ ఖూఖీ జిల్లా అధ్యక్షులు మహేశ్ దీజ విద్యార్థి సంఘం నవత ప్రతాప్ ఎచీూఖీ యూసుఫ్ ఖూఖా జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల దీజఖూ శ్రీను తదితరులు కలిసి జిల్లా విద్యాశాఖ ఆఫీసులో వినతి పత్రం ఇవ్వడం జరిగింది

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యము

కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం, విమర్శలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కాటిపల్లి నాగేష్ రెడ్డి, పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది



**డిచ్ పల్లి ప్రజాజ్యోతి జూన్ 4** డిచ్పల్లి మండల ముల్లంగి 'ఐ'గ్రామం గ్రామసభలో పాల్గొని అనంతరం నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగేష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంపై బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చేస్తున్న విమర్శలను ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములు, కుంటలు, చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు కఠిన చర్యలు తీసుకుంటోందని, అక్రమ ఆక్రమణలను తొలగించేందుకు హైడ్రా తో బుల్డోజర్ చర్యలు చేపడుతోందన్నారు.రైతుల సంక్షేమం విషయంలో కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఎంతో గొప్పదని గుర్తు చేస్తూ, 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ అందించి వ్యవసాయ రంగానికి ఊతమిచ్చారని., బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ మీటర్ల వ్యవహారంలో రైతులను అయోమయానికి గురి చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల బోర్ల వద్ద మీటర్లు అమర్చే పేరుతో ఉచిత విద్యుత్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయదని, రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందజేస్తుందని., ఒకవేళ మీటర్లు పెడితే ఎన్నికలలో పోటీ చేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని గుర్తు చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రానికి రూ.14 వేల కోట్ల మిగులు బడ్జెట్‌ను అందించిందని, అయితే పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని భారీ అప్పుల పాలుచేశారని ఆరోపించారు. సుమారు రూ.8.30 లక్షల కోట్ల అప్పు భారం తెలంగాణపై మోపిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. 2014 ఎన్నికల సమయంలో ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు ఇస్తామని, విదేశాల్లోని నల్లధనాన్ని తీసుకొస్తామని చేసిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు . పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతూ సామాన్య ప్రజలపై అదనపు భారం మోపుతున్నాయని.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం వరి, మొక్కజొన్న, జొన్నల కొనుగోళ్లతో పాటు బోనస్ కూడా అందిస్తోందని చెప్పారు. రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పేదల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై అనవసర విమర్శలు చేస్తే సహించబోమని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో.. డిచ్పల్లి మాజీ ఎంపీపీ చిన్నోళ్ల నరసయ్య, మోపాల్ విండో చైర్మన్ గ్యానాజీ రంగారెడ్డి, ముల్లంగి గ్రామ సర్పంచ్ సూదం శ్రీనివాస్, విడిసి కమిటీ చైర్మన్, నితిన్, క్యాషియర్ గుండ్ల శేఖర్, కాంగ్రెస్ నాయకులు, పెద్దోళ్ళ లక్ష్మయ్య, జ్ఞానాజీ గంగారెడ్డి, నారాయణ, కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# డిచ్పల్లిలో జాతీయ రహదారిపై ప్రమాదం





ఘటన స్థలంలో ఇద్దరు యువకులు మృతి నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి: డిచ్ పల్లిలో 44వ నంబరు జాతీయ రహదారిపై గురువారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు ఘటన స్థలంలో మరణించారు. డిచ్ పల్లి సీఐ వినోద్ ఎస్సై అరీఫ్ తెలిపిన వివరాల ప్రకారం..కామారెడ్డి నుంచి జక్రాన్ పల్లి వైపు బైక్ పై కె. బాల్ రామ్(26), చిన్న నవీన్(20) ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో డిచ్పల్లి పరిధిలోని జాతీయ నిజామాబాద్ వైపు ఉన్న మలుపు వద్ద ముందు వెళ్తున్న ఫోర్డ్ కారును తప్పించబోయే ప్రయత్నంలో వెనుక వైపు నుండి వచ్చిన లారీ ఢీనడంతో బైక్ పై ఉన్న బల్ రామ్, నవీన్ ఇద్దరిపై వెళ్లడంతో వీరిద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలు నుజ్జునుజ్జు కావడంతో చూపరులు భయాందోళనకు గురయ్యారు. మృతులిద్దరిది జక్రాన్ పల్లి మండల కేంద్రం వాసులుగా గుర్తించారు. బల్ రామ్ కూలీ పని చేస్తుంటాడని, నవీన్ నిజామాబాద్ లోని ప్రయివేట్ కళాశాలలో డిగ్రీ రెండో ఏడాది చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ, ఎస్సై పేర్కొన్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన సీపీ డిచ్ పల్లిలో జాతీయ రహదారిపై చోటుచేసుకున్న ప్రమాద స్థలాన్ని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును సంబంధిత పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్న సీపీ, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను సమీక్షించారు. అనంతరం జాతీయ రహదారి అధికారులు, రవాణా శాఖ అధికారులు మరియు పోలీసు అధికారులతో మాట్లాడి , భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం , ప్రమాదకర మలుపుల వద్ద రిఫ్లెక్టర్లు , సైన్‌బోర్డులు , స్పీడ్ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయడం , రాత్రి సమయంలో వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా వెలుతురు సదుపాయాలు కల్పించడం , అతివేగాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని , నిర్లక్ష్యంగా, అతివేగంగా వాహనాలు నడపరాదని , ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని , సురక్షిత ప్రయాణానికి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏసీపీ ప్రకాష్ , డిచ్పల్లి సిఐ వినోద్ ,డిచిపల్లి ఎస్.ఐ ఆరిఫ్ ఉన్నారు.

# అటవీ సంపదను కాపాడుకోవాలి

బిఇందల్వాయి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ వెల్లడి




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్. 4** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అటవీ సంపదను ప్రతి ఒక్కరు తెలంగాణ బిడ్డలు కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఇందల్వాయి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ వెల్లడించారు, ఈ మేరకు గురువారం మండలంలోని ఇందల్వాయి గ్రామం తో పాటు, తీర్మాన్ పల్లి గ్రామాలలో ఆటవి రెయిన్ అధికారి పరిధిలోని శిక్షణాధికారులతోపాటు బీట్ అధికారులు తదితరులు అందరు ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఇందలపై అధికారి రవి మోహన్ బట్ మాట్లాడుతూ ఆటవి సంపదపై ప్రజలకు అవగాహన కోసం ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహిస్తున్నామని వెల్లడించారు, అడవికి నిప్పు పెట్టడం కానీ, అటవీ జంతువులను చంపడం కానీ, తీవ్ర నేరంగా పరిగణిస్తామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు, అలాగే ఆటవి భూములను అన్యాక్రాంతం చేస్తూ ఆక్రమణలకు పాల్పడే వారికి కటినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాల ర్యాలీ ఇందల్వాయి మండల కేంద్రం మీదుగా ఇందల్వాయి గ్రామంలో లోని ప్రధాన వీధులలో నిర్వహించడం జరిగిందన్నారు, అలాగే తీర్మాన్ పల్లి గ్రామంలో సైతం ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రధాన వీధులలో బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు సురేందర్, ప్రభాకర్, భాస్కర్, మానస, బీట్ అధికారులు రాకేష్, ప్రవీణ్, వంశి రాజ్ గణేష్ మోయిన్ తదితరులు పాల్గొన్నారు

# ఇందల్వాయి ఎస్సైగా సుమలత బాధ్యతల స్వీకరణ..

బిఇందల్వాయి తొలి మహిళా ఎస్సైగా రికార్డ్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ )** జూన్ ఇందల్వాయి మండలానికి నూతన ఎస్ ఎచ్ ఓ గా భూక్య సుమలత నియమితులయ్యారు, ఈ మేరకు బుధవారం అర్ధరాత్రి నిజాంబాద్ సిపి శ్రీ సాయి చైతన్య ఆదేశాల మేరకు భూక్య సుమలత ఇందల్వాయి ఎస్సైగా నియామకం కాక గురువారం మధ్యాహ్నం ఆమె పదవి బాధ్యతలను స్వీకరించారు, ఇక్కడ గతంలో ఎస్సైగా విధులు నిర్వహించిన జి సందీప్ ధర్పల్లి ఎస్సైగా నియమితులయ్యారు, ఇందల్వాయి ఎస్సైగా సందీప్ నియమితులై కనీసం రెండు సంవత్సరాలు గడుకముందే బదిలీ కావడం పట్ల పలువురు గుసగుసలు ఆడుతున్నారు, గత కొంతకాలంగా ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సందీప్ పై అనేక ఆరోపణలు ఉన్నాయని తెలుస్తుంది, అలాగే నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశాల మేరకు కూడా ఇందల్వాయి మండలాన్ని వదిలి ధర్పల్లి ఎస్సైగా నియమించుకున్నారని తెలుస్తోంది, ఇది ఏమైనా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోనే ఇందల్వాయి ఎస్సై సందీప్ కొనసాగుతున్నారు, ఇది ఇలా ఉండగా ఇందల్వాయి ఎస్ఐగా సుమలత బాధ్యతలు స్వీకరించిన అనంతరం చట్టపరంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు, చట్టాన్ని ఎవరు అతిక్రమించిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,

# నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం కల్లుర్కి గ్రామంలో తెలంగాణ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం...



**ప్రజా జ్యోతి బోధన్. మే. 4..నిజామా బాద్** జిల్లా బోధన మండలం కల్లుర్కి గ్రామంలో తెలంగాణ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, ఈ నెల 16వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సభకు సంబంధించిన ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాపూర్ లో గ్రామసభ.



**రెంజల్, జూన్ 04(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలం, కల్యాపూర్ గ్రామంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గురువారం తహసిల్దార్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ పరిధి లోని పలు శాఖ అధికారులతో గ్రామసభ నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో డ్రైనేజీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి మురికినీరు నిలువ లేకుండా, ప్రజలు క్రిమి కీటకాలు బారిన పడకుండా, ఎప్పటికప్పుడు పర్యవేక్షతో త్వరితగతిన పనులను చేపట్టాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని సూచించారు. గ్రామంలోని పొడి చెత్త, తడి చెత్త వేరుగా పోగు చేసి కంపోస్టు సులువుగా తయారు చేసుకోవడానికి ఉపయోగపడుతుందని గుర్తు చేశారు. గ్రామంలో ప్లాస్టిక్ కవర్ లను నిషేధించడానికి పలు శాఖ అధికారులు గ్రామస్తులకు అవగాహన కల్పించి నిషేధించడానికి భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ రెమ్మ భానుచందర్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్ గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# 'పెద్ది' మూవీ రివ్యూ అండ్ రేటింగ్







గ్లింప్స్‌తోనే అంచనాలు పెంచేసిన చిత్రం 'పెద్ది'. గేమ్ ఛేంజర్ లాంటి డిజాస్టర్ తర్వాత రామ్ చరణ్ నుంచి వస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. ఉప్పెన లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఐదేళ్ల గ్యాప్‌తో బుచ్చిబాబు తీసిన సినిమా కూడా ఇదే. చాలా కాలం తర్వాత ఏఆర్ రెహమాన్ సంగీతం అదించిన తెలుగు చిత్రం ఇదే కావడం మరో ప్రత్యేకం. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది. మరి ఆ అంచనాలకు, ఆసక్తికి దీటుగా ఈ చిత్రం ఉందా? ప్రేక్షకులను ఏ మేరకు మెప్పించింది? రివ్యూలో చూద్దాం.

**టైటిల్ : పెద్ది**
**నటీనటులు: రామ్ చరణ్, జాన్వీ కపూర్, జగపతి బాబు, శివరాజ్ కుమార్, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ తదితరులు**
**నిర్మాత: సతీష్ కిలారు**
**సమర్పణ: మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్**
**రచన-దర్శకత్వం: బుచ్చిబాబు**
**సంగీతం: ఏఆర్ రెహమాన్**
**సినిమాటోగ్రఫీ: ఆర్.రత్నవేలు**
**ఎడిటింగ్: నవీన్ నూలి**
**విడుదల తేది: జూన్ 4, 2026**

**కథేంటంటే..**

1990 నేపథ్యంలో సాగే కథ ఇది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరంలో కొండ కింద ఓ ఊరు ఉంటుంది. అక్కడ 450 కుటుంబాలు, 1800 మంది జనాభా ఉన్నా.. ఆ ఊరికి గుర్తింపే ఉండదు. ఆ ఊర్లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తే గుర్తింపుతో పాటు కాలి నడక ప్రయాణం తప్పుతుందని, అదే ఊరికి చెందిన అప్పల సూరి(జగపతిబాబు) 30 ఏళ్లుగా ప్రయత్నాలు చేస్తూనే ఉంటాడు. మరోవైపు ఆ ఊరికి చెందిన యువకుడు పెద్ది(పెద్ది) కూలీ పని చేస్తూ.. డబ్బుల కోసం క్రికెట్ ఆడుతుంటాడు. ఆరు బంతులకు ఆరు సిక్సులు కొట్టడం ఆయన స్పెషాలిటీ. క్రికెట్‌లో విజయనగరం యువత మొత్తానికి ఫేవరేట్ అయిన పెద్ది..ఓ కారణంగా ఆ ఆటను వదిలేసి ప్రాణాలను పణంగా పెట్టి కుస్తీ నేర్చుకుంటాడు. గౌర్నాయుడు(శివరాజ్‌కుమార్) శిక్షణలో కుస్తీ పోటీల్లో నేషనల్ వరకు వెళ్తాడు. మరి నేషనల్ పోటీల్లో పెద్ది గెలిచాడా లేదా? తనకు ఎంతో ఇష్టమైన క్రికెట్ ఆటను ఎందుకు వదుకోవాల్సి వచ్చింది? కుస్తీ, క్రికెట్‌తో పాటు మరో ఆట కూడా ఎందుకు ఆడాల్సి వచ్చింది? ఆ ఆట ఏంటి? అసలు పెద్ది లక్ష్యం ఏంటి? అది నెరవేరిందా లేదా? ఈ కథలో అచ్చీయమ్మ( జాన్వీ కపూర్), రామ్ బుజ్జి( దివ్యేందు శర్మ) పాత్రలు ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

**ఎలా ఉందంటే...**

గుర్తింపు కోసం ఓ యువకుడు చేసే క్రీడా పోరాటమే ఈ పెద్ది కథ. దర్శకుడు బుచ్చిబాబు స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఓ ఎమోషనల్ స్టోరీ రాసుకున్నాడు. స్పోర్ట్స్ డ్రామా అయినప్పటికీ ఈ కథలో ఓ ప్రత్యేకత ఉంది. హీరో ఒక ఆటకే పరిమితం కాదు. క్రికెట్‌తో తెరపై ఎంట్రీ ఇచ్చి, కుస్తీతో ఆకట్టుకొని, అథ్లెట్‌గా ప్రేక్షకుల హృదయాలను గెలుస్తాడు. మూడు విభిన్నమైన క్రీడల్నీ తీసుకున్న బుచ్చి బాబు.. వీటి మధ్యలో ఓ ఎమోషనల్ కథ చెప్పాడు. ఆ కథ ఊహకందేలా సాగడమే ఇక్కడ కొంతవరకు మైనస్. అయితే రామ్ చరణ్ నటన, రెహమాన్ నేపథ్య సంగీతం ఆ మైనస్‌ని కొంతవరకు కప్పిపుచ్చాయనే చెప్పాలి.

2016లో కథ ప్రారంభం అవుతుంది. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కి కేవలం 2 ఒలింపిక్స్ పథకాలే రావడంతో క్రీడా శాఖ మంత్రి అధికారులపై సీరియస్ అవ్వడం.. వచ్చే పోటీల్లోపు మెరికాల్లాంటి కుర్రాళ్లను తయారు చెయమని ఆదేశించడం.. ఓ అధికారి(బోమన్ ఇరానీ) విజయనగరం రావడం.. అక్కడ పెద్ది పేరు విని..అతని గురించి తెలుసుకునేందుకు ఆ ఊరికి చెందిన ఓ వ్యక్తితో కలిసి ప్రయాణం చేసినప్పటి నుంచి అసలు కథ ప్రారంభం అవుతుంది. ఆ ఊరి వ్యక్తి పెద్దికి భారీ ఎలివేషన్ ఇస్తూ.. స్టోరీని ప్రారంభిస్తాడు. అయితే కేజీయఫ్ తర్వాత ఇలా హీరో కథని ఎలివేషన్ ఇస్తూ, ముక్కలు ముక్కలుగా చెప్పడం రొటీన్‌గా మారింది. అందుకే పెద్ది ప్రారంభం అంత ఆసక్తికరంగా అనిపించదు. ఎప్పుడైతే పెద్ది పాత్ర ఎంట్రీ ఇచ్చి గ్రౌండ్‌లో సిక్సర్ కొడతాడో.. అప్పటి నుంచి కథనం ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. ఒకవైపు పెద్ది క్యారెక్టర్ ఎలా ఉంటుందో చెబుతూనే.. మరోవైపు అప్పల సూరి పాత్ర ద్వారా ఊరి సమస్య చూపించి.. అసలు సంఘర్షణ ఏంటనేది మొదటి నుంచే ప్రేక్షకుడికి అర్థమయ్యేలా చెప్పుకొచ్చాడు. అయితే అచ్చీయమ్మగా జాన్వీ ఎంట్రీ, ఎన్నికల ప్రచారం.. ముద్దు సీన్.. ఇవేవి అంతగా ఆకట్టుకోవు. అసలు కథకు ఈమె పాత్రకు సంబంధమే ఉండదు. జగపతి బాబు పాత్రకు సంబంధించిన సన్నివేశాలు ఎమెషనల్‌గా సాగుతాయి. పోలీస్ స్టేషన్ సీన్‌తో హీరో మెయిన్ ట్రాక్ ఎక్కుతాడు. ఇంటర్వెల్ సీన్ ని దర్శకుడు చక్కగా ప్లాన్ చేశాడు.
ఫస్టాఫ్ మొత్తం పక్కా కమర్షియల్ మీటర్‌లో తీర్చిదిద్దిన బుచ్చిబాబు.. సెకండాఫ్‌ని మాత్రం వాటిని పట్టించుకోకుండా చెప్పాల్సిన పాయింట్‌పై మాత్రమే ఫోకస్ పెట్టాడు. ద్వితియార్థంలో వచ్చే కుస్తీ ఎపిసోడ్స్ అన్ని ఆకట్టుకుంటాయి. ఒకవైపు కుస్తీ పోటీలు జరుగుతుండగానే కీలక మలుపు రావడంతో కథ మరింత రసవత్తరంగా మారుతుంది. ఢిల్లీ ఎపిసోడ్.. ప్రమోషన్స్‌లో చెప్పినంత గొప్పగా ఏమి ఉండదు. కానీ ఊరి గుర్తింపు కోసం హీరో తీసుకునే కఠిన నిర్ణయం మాత్రం హృదయాలను హత్తుకుంటుంది. క్రీడలకు సంబంధించిన ఎపిసోడ్స్ విషయంలో దర్శకుడు చాలా వరకు సినిమాటిక్ లిబర్టీ తీసుకున్నాడు. అయినా కూడా తెరపై సహజంగానే కనిపిస్తాయి. ప్రీక్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ వరకు కథనం ఎమోషనల్‌గా సాగుతుంది.

**ఎవరెలా చేశారంటే..**

రామ్ చరణ్ వన్ మ్యాన్ షో ఇది. క్రికెటర్‌గా, కుస్తీ ఆటగాడిగా, అథ్లెట్‌గా మూడు విభిన్నమైన పాత్రలతో కనిపించిన చరణ్..ప్రతి పాత్రలోనూ వేరియేషన్ చూపించి ఆకట్టుకున్నాడు. ఈ సినిమా కోసం చరణ్ పడిన కష్టం ప్రతి ఫ్రేములోనూ కనిపిస్తుంది. అప్పల సూరి పాత్రతో జగపతి బాబు ఒదిగిపోయాడు. అయితే ప్రమోషన్స్‌లో ఇచ్చినంత ఎలివేషన్స్ మాత్రం సినిమాలో లేవు. కుస్తీ గురువు గౌర్నాయుడు పాత్రకు శివరాజ్‌కుమార్ న్యాయం చేశాడు. ఇక అచ్చియమ్మగా జాన్వీ కపూర్ తెరపై కనిపించేంది కాసేపే అయినా తనదైన నటనతో ఆకట్టుకుంది. తెరపై అందంగా కనిపించింది. కొన్ని చోట్ల ఆమె నటన అతిగా అనిపిస్తుంది. అలాగే అసలు కథకి ఆమె పాత్రకు సంబంధమే ఉండదు. హీరోయిన్ అన్నాక కథకు కొంత లింకు చేయాలి అన్నట్లుగా.. కొంతవరకు అలా చూపించారంతే. రామ్ బుజ్జిగా దివ్యేందుతో పాటు మిగిలిన నటీనటులు తమ పాత్రల పరిధిమేర నటించారు. సాంకేతికంగా సినిమా బాగుంది. ఏఆర్ రెహమాన్ నేపథ్య సంగీతం సినిమాకు మరో ప్రధాన బలం. పాటలు బాగున్నాయి. రత్నవేలు సినిమాటోగ్రఫీ సినిమా స్థాయిని పెంచేసింది. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ పనితీరు బాగుంది. ఎడిటింగ్ పర్వాలేదు. నిర్మాణ విలువలు బాగున్నాయి.



# రవితేజ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. రాబోతున్న 'ఇరుముడి' పవర్‌ఫుల్ థీమ్ సాంగ్!

మాస్ మహారాజా రవితేజ, డైరెక్టర్ శివ నిర్వాణ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'ఇరుముడి' నుంచి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చేసింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి గ్లింప్స్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి ఒక ప్రత్యేకమైన సాంగ్ అప్‌డేట్‌ను మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా పంచుకున్నారు. గత కొన్ని రోజులుగా అభిమానుల నుంచి వస్తున్న భారీ రిక్వెస్ట్‌లను పరిగణనలోకి తీసుకుని, ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ 'ఇరుముడి' థీమ్ సాంగ్‌ను త్వరలోనే విడుదల చేయబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ పాట 'విల్లాది వీరుడు వీర మణికంఠుడు' అనే పవర్‌ఫుల్ అయ్యప్ప స్వామి భక్తి గీతంగా ఉండబోతోందని తెలుస్తుంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ (ఒష్ట్రవ నముఖీ శీట ×తీబఎబఎఅ) ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోగా, ఇందులో రవితేజ ఒక ఎమోషనల్ తండ్రి పాత్రలో సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. కూతురి కోసం ఒక తండ్రి పడే తపన, మద్యపానానికి దూరమై అయ్యప్ప దీక్ష స్వీకరించి ఆధ్యాత్మిక మార్గంలో సాగే ఒక ఎమోషనల్ అండ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా కథాంశం ఉండబోతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ నటిస్తుండగా, బేబీ నక్షత్ర రవితేజ కూతురిగా కీలక పాత్ర పోషిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఆగస్టు 2026లో థియేటర్లలోకి రానుంది.

# ప్రశాంత్ నీల్‌కి జూనియర్ ఎన్టీఆర్ బర్త్‌డే విషెస్..

## వైరల్ అవుతున్న పోస్ట్!



ఇండియన్ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ పుట్టినరోజు సందర్భంగా అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ నీల్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని, అలాగే వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే డ్రాగన్ సినిమాను గుర్తుచేస్తూ.. ఎన్టీఆర్ పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ట్వీట్‌లో ఎన్టీఆర్ స్పందిస్తూ.. "పుట్టినరోజు శుభాకాంక్షలు డైరెక్టర్ గారూ.. మీరు చెప్పే కథలంత గొప్పగా ఈ ఏడాది మీకు సాగాలని కోరుకుంటున్నాను. మన కాంబినేషన్‌లో రాబోయే ప్రాజెక్ట్ కోసం, మన భవిష్యత్తు ప్రయాణం కోసం నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను ప్రశాంత్ అంటూ ఎన్టీఆర్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో ప్రశాంత్ నీల్‌ను ఉద్దేశించి ఎన్టీఆర్ కన్నడ పదం 'అవరే' (గారూ) అని సంబోధించడం ఇరు భాషల అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి ఇండస్ట్రీ హిట్ చిత్రాలతో సంచలనం సృష్టించిన ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రాబోయే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డ్రాగన్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం జూన్ 11న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# యాక్షన్ కింగ్ ఇంట్లో పెళ్లి సందడి .. అర్జున్ సర్జా చిన్న కుమార్తె అంజనా వివాహంపై జోరుగా ప్రచారం





సౌత్ ఇండియన్ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా కుటుంబంలో త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆయన చిన్న కుమార్తె అంజనా సర్జా ఈ ఏడాది అక్టోబర్‌లో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై అర్జున్ కుటుంబ సభ్యుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.కన్నడ చిత్రసీమలో హీరోగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన అర్జున్ సర్జా, తెలుగు మరియు తమిళ భాషల్లోనూ ఎన్నో విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరించారు. యాక్షన్ హీరోగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన, ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, నిర్మాతగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. ఇక కుటుంబ పరంగా కూడా తన కుమార్తెలకు మంచి భవిష్యత్తు అందించిన తండ్రిగా ప్రశంసలు అందుకుంటున్నారు.తెలుగు వార్తలు అర్జున్ పెద్ద కుమార్తె ఐశ్వర్య సర్జా సినీ రంగంలో నటిగా రాణిస్తుండగా, చిన్న కుమార్తె అంజనా సర్జా మాత్రం పూర్తిగా భిన్నమైన రంగాన్ని ఎంచుకున్నారు. న్యూయార్క్‌లోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థ పార్సన్స్ స్కూల్ ఆఫ్ డిజైన్‌లో చదువుకున్న అంజనా ప్రస్తుతం ఫ్యాషన్ డిజైనర్‌గా, వ్యాపారవేత్తగా మంచి గుర్తింపు సంపాదించారు. ఆమె స్థాపించిన 'హూ=జీహూ' బ్రాండ్ పర్యావరణహిత లగ్జరీ హ్యాండ్‌బ్యాగ్స్ తయారీలో ప్రత్యేక గుర్తింపు పొందింది. పండ్ల వ్యర్థాలు, యాపిల్, పైనాపిల్, కాక్టస్ వంటి సహజ పదార్థాలతో రూపొందించే ఈ బ్యాగ్స్ అంతర్జాతీయ మార్కెట్లో ఆదరణ పొందుతున్నాయి. వ్యక్తిగత జీవితానికి వస్తే, అంజనా గత 13 సంవత్సరాలుగా ఓ అమెరికన్ యువకుడితో ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది. విదేశాల్లో చదువుకునే సమయంలో ప్రారంభమైన ఈ పరిచయం ప్రేమగా మారి, కాలక్రమేణా మరింత బలపడింది. గత ఏడాది ఇటలీలోని అందమైన పర్యాటక ప్రాంతం లేక్ కోమోలో కుటుంబ సభ్యుల సమక్షంలో వీరి నిశ్చితార్థం జరిగినట్లు సమాచారం. ఈ వేడుకను అత్యంత ప్రైవేట్‌గా నిర్వహించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.ప్రస్తుతం సోషల్ మీడియాలో వినిపిస్తున్న కథనాల ప్రకారం, అంజనా మరియు ఆమె కాబోయే జీవిత భాగస్వామి అక్టోబర్ నెలలో వివాహం చేసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే పెళ్లి ఏర్పాట్లు కూడా ప్రారంభమైనట్లు కొన్ని కథనాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ వార్తలపై అర్జున్ సర్జా కుటుంబం నుంచి ఎలాంటి అధికారిక క్లారిటీ రాలేదు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967